ప్రజాశక్తి

శనివారం 17 ఫిబ్రవరి 2024 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా







సక్సెస్

- పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌లో ర్యాలీలు, ధర్నాలు
- మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు

కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, రైతులు కన్నెర్ర చేశారు. బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, రైతు సంఘాలు శుక్రవారం చేపట్టిన పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో విజయవంతమయ్యాయి. ఈసందర్భంగా సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, టిఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టియు, టియుసిసి, ఎఐయుటియుసి, సిసిజిఇడబ్ల్యు, ఎఐసిసిటియు, బ్యాంక్‌లు, బీమా సంస్థలు, సంయుక్త కిసాన్‌మోర్చా సంఘాల ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ జిల్లాలోని 17 ప్రాంతాల్లో, కృష్ణా జిల్లాలోని 23 మండల కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రాల్లో జరిగిన ర్యాలీల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. విజయవాడ పాత బస్టాండ్ నుంచి లెనిన్ సెంటర్ వరకు ఆటో, ముఠా, హాకర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లారీ డ్రైవర్లు తదితర రంగాల్లోని వందలాది మంది కార్మికులు, ఉద్యోగులు, రైతు సంఘాల ప్రతినిధులు భారీ ప్రదర్శన నిర్వహించారు. కొండపల్లి ఆయిల్ అండ్ గ్యాస్ టెర్మినల్స్‌లో పనిచేస్తున్న 800 కార్మికులతో కొండపల్లి నుంచి పినపాక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఎక్కడ లారీలు అక్కడే నిలిచిపోయాయి. (పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)






బర్డ్ ఫ్లూ కలవరం


- మార్కెట్లపై ప్రభావం
- ఆందోళనలో పౌల్ట్రీ రైతులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తించడం కృష్ణాజిల్లాలోని ఫౌల్ట్రీ రైతులకు వణుకు పుట్టిస్తోంది. ఒక్కసారిగా విక్రయాలు స్తంభించిపోయాయి. మార్కెట్లో గుడ్డు, చికెన్ ధరలు పతనమై కనీస పెట్టుబడులు రావని ఫౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కోళ్ల పెంపకం జరుగోతోంది. 70 లక్షలకుపైగా లేయర్ కోళ్ల (గుడ్డు ఉత్పతికి పెంచే కోళ్లు) పెంపకం జరుగుతోంది. రోజుకు 55 లక్షలకుపైగా కోడి గుడ్లు



ఉత్పత్తి అవుతున్నాయి. స్థానిక వినియోగానికిపోను బీహార్, కోల్‌కతా, ఒరిస్సా, అస్సాం, మిజోరాం తదితర రాష్ట్రాలకు గుడ్ల ఎగుమతి అవుతున్నాయి. గత రెండేళ్లుగా (మిగతా 6లో)



150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణలో గవర్నరు అబ్దుల్ నజీర్, ఎంపి కేశినేని, ఎంఎల్ఎ ఉదయభాను, కలెక్టర్ డిల్లీరావు

రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేనా?

- నేటితో గడువు పూర్తి
- పెండింగ్‌లో 39 శాతం పేదల ఇళ్ల పట్టాలు
- జగనన్న గృహాల లబ్ధిదారులు 1,15,468 మంది
- పూర్తయిన రిజిస్ట్రేషన్లు 69,835
- రిజిస్ట్రేషన్లు జరగాల్సినవి 45,633

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

జగనన్న కాలనీల్లో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్ధేశించిన గడువులోగా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈనెల 17వ తేదీ వరకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవకాశం కల్పించింది. ఇంకా ఒక్క రోజు మాత్రమే గడువుంది. ఫిబ్రవరి 15వ తేదీ నాటికి లబ్ధిదారుల్లో మరో 39.52 శాతం మంది పట్టాల రిజిస్ట్రేషన్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవ్వడం సందేహంగానే ఉంది.

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా



జిల్లాలోని 1,15,468 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీల్లో ప్రభుత్వం ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసింది. ఈ స్థలాలను లబ్ధిదారుల పేరు మీద ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్‌ను వారికి అందిస్తామని ప్రకటించింది. జనవరి 31వ తేదీ నుంచి వార్డు, గ్రామ సచివాలయాల్లో ఈ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాలో 508 గ్రామ, వార్డు సచివాలయాలకు ఉండగా, 423 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే తరుచూ సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈనెల 15వ తేదీ నాటికి 69,835 మంది లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ అంటే 60.48 శాతం మాత్రమే పూర్తయింది. మరో 39.52 శాతం అంటే 45,633 మంది లబ్ధిదారులు స్థలాలు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఈనెల 17వ తేదీ నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది.

ఎన్నికల వ్యూహమేనా?

మార్చి మొదటి రెండో వారంలో సార్వత్రిక (మిగతా 6లో)

భారాలు లేకుండా విఎంసి బడ్జెట్

- మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ



:ప్రజలపై ఎటువంటి భారాలు లేని బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నట్లు విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి చెప్పారు. విఎంసిలోని తన ఛాంబర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరం (2024-25) బడ్జెట్ సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో 2023-24 రివైజ్డ్ బడ్జెట్, వచ్చే ఆర్థిక సంవత్సరపు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. తమ పాలనలో ఇది మూడో బడ్జెట్ అన్నారు. పన్నుల భారం పడకుండా వాస్తవిక ఆదాయాలు, ఖర్చులను పరిగణలోకి తీసుకొని అన్ని వర్గాల వారితో సంప్రదింపులు జరిపి బడ్జెట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అన్ని ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిధులకు తగిన ప్రాధాన్యత కల్పించినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు, ఇతర వనరుల సమకూర్చుకునేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, కొండ ప్రాంతాల అభివృద్ధి, పారిశుధ్యం, గ్రీనరీ, విద్యా, వైద్యం వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నగరంలో స్టేడియాలను అభివృద్ధి చేస్తామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం (జిజిఎంపి) కార్యక్రమం కింద నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో రూ.16.98 కోట్లతో 166 పనులు, తూర్పు నియోజకవర్గంలో (మిగతా 6లో)

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహాత్మాగాంధీ రోడ్డులోని రవాణా శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ కుటుంబ అవసరాల కోసం వివిధ రూపాల్లో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల బ్యాంకులు ఉద్యోగులను ఎగవేతదారులుగా ప్రకటించే పరిస్థితి వచ్చిందన్నారు. గత నాలుగేళ్లుగా ఒక్క డిఎ కూడా ఇవ్వని ఏకైక ప్రభుత్వం వైసిపిపిదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య చికిత్స చేయించుకునేందుకు కూడా



అవకాశం లేని దుస్థితి నెలకొందన్నారు. 11వ పిఆర్‌సి పూర్తిగా లేకుండా చేశారని, కనీసం 12వ పిఆర్‌సి అయినా ఇస్తారని అనుకుంటే దాని అమలులో కూడా అయోమయ పరిస్థితి సృష్టించారని తెలిపారు. ఈ నెల 27న జరగనున్న చలో విజయవాడ కార్యక్రమం గతంలో జరిగిన బిఆర్‌టిఎస్ రోడ్డు ఉద్యమానికి మించి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో సంఘం కార్యదర్శి కె.వి.శివారెడ్డి, ఎన్టీఆర్ జిల్లా జెఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్, కార్యదర్శి ఎండి ఇక్బాల్, రాష్ట్ర జెఎసి నాయకులు హరినాథ్ బాబు, యుటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు రవీంద్రబాబు, ఎస్‌టియు నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, వివిధ సంఘాల నాయకులు సాంబశివరావు, సాయిరాం, జానీబాషా, రెడ్డమ్మ, శ్రీరామ్, సంపత్ కుమార్, జి.నారాయణరావు, విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడే విఎంసి బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలో అధికార వైసిపి మూడవ సారి శనివారం రాబోయే ఆర్థిక సంవత్సరపు (2024-25) నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతుంది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ బడ్జెట్ సమావేశానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షత వహిస్తారు. నూతనంగా ప్రవేశపెట్టనున్న నూతన బడ్జెట్, అలాగే రివైజ్డ్ బడ్జెట్‌పై అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, సిపిఎం తీవ్ర కసరత్తులు చేశాయి. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్, ఆయా విభాగాల ఉన్నతాధికారులతో కలిసి మేయర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి, బడ్జెట్ రూపకల్పన, కౌన్సిల్ సమావేశంలో విపక్షాలు అడిగే ప్రశ్నలకు ఇవ్వాల్సిన సమాధానాలపై ఇప్పటికే కసరత్తు చేశారు.

పన్నులే గతి

విఎంసి కౌన్సిల్‌లో శనివారం ప్రవేశపెట్టబోతున్న నూతన బడ్జెట్, దానిలో పద్దుల వారీగా పొందుపరిచిన అంశాలను పరిశీలిస్తే నిధుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిచెయ్యి చూపడంతో నగర ప్రజల నుంచి వివిధ రూపాల్లో వసూలు చేస్తున్న పన్నుల నుంచి వచ్చే రాబడే గతి అన్నట్లు ఉంది.

పేదల వాడలను విస్మరించిన బడ్జెట్

ఈ నూతన బడ్జెట్‌లో పేదల వాడలను పూర్తిగా విస్మరించడంతో పాటు నగరంలో చేపట్టాల్సిన ఆయా అభివృద్ధి పనులకు కూడా నిధులు కేటాయింపులు చూపించలేదు. ఏకంగా కొన్ని పద్దులను ఈ బడ్జెట్ నుంచి రద్దు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించిన పద్దు ఈ బడ్జెట్‌లో లేనే లేదు.

ప్రజలపై మోయలేని భారాలు

నగర ప్రజలపై వివిధ రూపాల్లో భారాలు మోపే విధంగా బడ్జెట్‌ను రూపొందించారు. ప్రస్తుతం నడుస్తున్న బడ్జెట్‌కు, రాబోయే బడ్జెట్‌ను పరిశీలిస్తే సుమారు రూ.125 కోట్లకు పైగా నగర వాసులపై వివిధ రూపాల్లో భారాలు మోపబోతున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్నుల రూపంలోనే రూ.97 కోట్లు భారం మోపనున్నారు. ఆయా పద్దుల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విఎంసి రావాల్సిన కోట్లాది రూపాయలను ప్రభుత్వాలపై పోట్లాడి తీసుకురావాల్సిన స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నగర మేయర్, అధికార వైసిపి ప్రజాప్రతినిధులు విఫలమవుతూనే ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని కాంద్రపాడు గ్రామంలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ నిధులు రూ.1.93 కోట్లతో కోనాయపాలెం నుండి కాంద్రపాడు వయా పెద్దవరం వరకు ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో రూ. కోట్లతో పలు పల్లెలకు రోడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు ఫిబ్రవరి మాసానికి పౌష్టికాహారాన్ని శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది కోటి, విజయ్ కుమారి, లక్ష్మి, చిట్టూరి నరసింహారావు, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీమా ఉద్యోగుల నిరసన

విజయవాడఅర్బన్: అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు విజయవాడ



గవర్నర్‌పేటలోని ఎల్ఐసి బ్రాంచి-1 కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఎఐఐఇఎ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణ, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణ, 14 శాతం పిఎఫ్ వాటా యాజమాన్యాలు చెల్లించడం, ఎల్ఐసిలో నూతన నియామకాలు, ప్రీమియంలపై జీఎస్టీ రద్దు తదితర డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణం సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నేతలు ఎన్.శ్రీనివాస్, శ్రీనివాస కుమార్, ఎం.పి.గోవర్ధన్ పాల్గొన్నారు.

బూడిద కాలుష్యాన్ని నియంత్రించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: బూడిద కాలుష్య నియంత్రణ, రక్షిత తాగునీరు కలుషితం కావడంపై టిడిపి ఆధ్వర్యంలో విటిపిఎస్ సిఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేకమార్లు ఈ అంశాలపై పలు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి నివారణ చర్యలు చేపట్టమని ఆదేశించి నప్పటికి పూర్తిస్థాయిలో చేపట్టకపోయి నట్లయితే తదనంతరం ప్రజలతో పాటుగా చేపట్టే ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి, సీనియర్ నాయకులు చనుమోలు నారాయణ, రావి ఫణి, బసవ ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి-వత్సవాయి: పోలింగ్ బూత్‌ల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పోలంపల్లి, డబ్బాకుపల్లి, ఖమ్మంపాడు, కాకరవాయి, మాచినేని పాలెం, తాళ్లూరు, తదితర గ్రామాల్లో పోలింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆయా పాఠశాలలను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారి లాహోరి నాగరాజుతో మాట్లాడుతూ రెండు రోజుల్లో ఆయా పాఠశాలలో వాటర్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జాను కోటయ్య పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-గంపలగూడెం

ప్రభుత్వ బడుల్లో అందిస్తున్న భోజనం ఆరోగ్యానికి శ్రేయస్కరమని స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. మండలంలోని సొబ్బాల ఎంపీపీ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూశారు. విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేచినేని గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో చోరీ

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని రెండు ప్రభుత్వ మద్యం షాపుల్లో, సినీ పక్కిలో చోరీలు జరిగాయి. వైన్ షాపుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో చోరీ జరిగిన విషయాన్ని సిబ్బంది గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం అర్ధరాత్రి సమయంలో బైపాస్ రోడ్ లోని వాకిన్ వైన్ (మద్యం) షాపులో పైకప్పులోని రేకులను కట్టర్‌తో కత్తిరించి లోపలకు చొరబడ్డారు. గురువారం జరిగిన వ్యాపారానికి సంబంధించి లాకర్లో ఉంచిన రూ.2.11 లక్షలు చోరీ చేశారని షాపుల్లో పనిచేసే సిబ్బంది తెలిపారు. సిసి ఫుటేజ్ లో చోరీకి పాల్పడిన దొంగలు ముఖాలకు మంకీ క్యాప్ లు (టోపీలు) ధరించి ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అడ్డువచ్చిన తనను మద్యం సీసా పగలగొట్టి దాడి చేసేందుకు ప్రయత్నించారని కాపలాదారుడు వాపోతున్నాడు. మైలవరం ప్రధానరహదారిలో పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న మద్యం షాపులో ఇదే తరహాలో చోరీకి ప్రయత్నించిలాకర్ తెరుసుకోకపోవడంతో వెనుతిరిగివెళ్లారు. మద్యం షాపు పక్కనున్న విజయ డైరీలో చోరీకి పాల్పడి రూ.30 వేల నగదును తీసుకెళ్లినట్లు సిబ్బంది తెలిపారు. ఒకే రోజు రాత్రి మూడు షాపుల్లో చోరీలు జరగడంతో పలువురు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతిరోజు పెట్రోలింగ్ చేసే పోలీసులు కు ప్రధాన రహదారి పక్కనే జరిగిన చోరీ సంఘటనలు కనిపించడం లేదా అని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చోరీ విషయమై వైన్ షాపుల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

నేడు తిరువూరు బాలోత్సవం

ప్రజాశక్తి-తిరువూరు: శనివారం జరగనున్న తిరువూరు ద్వితీయ బాలోత్సవ వేడుకలకు తిరువూరు పట్టణంలోని శ్రీ వాహినీ ఇంజినీరింగ్ కళాశాల ముస్తాబైంది. 24 అకడమిక్ అండ్ సాం స్కృతిక అంశాలలో విద్యార్థుల ప్రదర్శన ఇచ్చేందుకు బాలోత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. నియోజక వర్గంలోని విస్సన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు, తిరువూరు మండలాలకు చెందిన 54 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుండి బాల, బాలికలు పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. సైన్సు ఎగ్జి బిషన్, మట్టిబొమ్మలు తయారీ, సాంస్కృతిక ఏకపాత్రాభినయం, వ్యాసరచన వంటి పోటీలు ప్రదర్శించనున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: జెఎన్టియు కాకినాడ పరిధిలో సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలను శుక్రవారం కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో ప్రిన్సిపాల్ డాక్టర్ టీ వంశీ కిరణ్ ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 60 జట్లు పాల్గొన్నట్లు కళాశాల పిడి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిమ్మగడ్డ శౌరయ్య తెలిపారు. జేఎన్టీయూకే అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న ఈ పోటీలకు అబ్జర్వర్‌గా జిపి రాజు వ్యవహరిస్తారు. ఆంధ్ర హాస్పిటల్ ఆర్థిక సౌజన్యంతో జరుగుతున్న ఈ పోటీలకు గ్రౌండ్ వర్క్సను అదనపు పీడీలు సిహెచ్. సురేష్, ఎం.పునీత్ కుమార్, ఆర్ వెంకటరమణలు పర్యవేక్షిస్తారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కిరణ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. శుక్రవారం జరిగిన పోటీల్లో జి ఐ ఈ టి రాజమండ్రి పై ధనేకుల కళాశాల విజయం సాధించగా,



అమత సాయి పై కాకినాడ కేఐఇటి విజయం సాధించినట్లు శౌరయ్య తెలిపారు. అదేవిధంగా ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పోటీలలో ఏలూరు హేలాపురి కళాశాలపై భీమవరం విష్ణు కళాశాల విజయం సాధించగా, బీవీసీ రాజమండ్రి పై లింగాయత్ విజయం సాధించినట్లు తెలిపారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి సర్నాల తిరుపతిరావుతో కలిసి నమూనా ఆసరా చెక్కులను ఎంపి కేశినేని నాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇస్లావతు లక్ష్మీ ప్రసన్న రాణి, సర్పంచ్ మంజు భార్గవి, ఏఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి

జిల్లా వార్తలు 3

శనివారం 17 ఫిబ్రవరి 2024

సిఎం ఆలోచనలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- కెయు ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్యార్థులలో నైపుణ్యం పెంచేందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. మీ ఇంటి ముంగిటకు అంతర్జాతీయ విద్య (ఎడెక్స్) కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నట్లు తెలపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వల్ల విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడతారని ఆశాభావం వ్యక్తంచేశారు. విజయవాడ మేరీ స్టెల్లా కళాశాల విద్యార్థిని, నైపుణ్య కోర్సుల సమన్వయకర్త జి అంజలి తన అభిప్రాయాలను ముఖ్యమంత్రి తో పంచుకున్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతితో సహా మూడు విశ్వవిద్యాలయాల ఉపకులపతిలకు ముఖ్యమంత్రి తో మాట్లాడే అవకాశం దక్కింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జ్ఞానమణి



దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి. మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డ యేసయ్య చర్చిలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాం కిషోర్ నాయుడు 50 మంది వద్దులకు, వితంతువులకు దుప్పట్లు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కర్రా రవి, కట్టా ఏడుకొండలు, భాస్కర్ రావు, నాగార్జున, మాధవరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : 16 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ సర్టిఫికెట్ కొరకు నిర్వహించు ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం నోబుల్ కళాశాలలో జరిగాయి. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు కష్ణా యూనివర్సిటీ ఎన్. సీ. సీ విభాగం విద్యార్థులతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రైవేట్ కళాశాల విద్యార్థులు సుమారు 148 మంది హాజరయ్యారని కష్ణా యూనివర్సిటీ ఎన్. సీ. సీ విభాగపు అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ డి. రామ శేఖర రెడ్డి తెలిపారు. అంతేగాక దీనికి సంబంధించిన థియరీ పరీక్షలు ఈ నెల 18 న పి. బి. సిద్దార్థ కళాశాల విజయవాడ నందు జరుగనున్నట్లు తెలిపారు. కష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలె విద్యను అభ్యసిస్తూ రిపబ్లిక్ డే పరేడ్ నందు పాల్గొన్న కష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని టి. లక్ష్మి దమయంతిని 4 ఆంధ్ర బెటాలియన్ ఎన్. సీ. సీ అధికారి కల్నల్ బలిందర్ సింగ్, 16 ఆంధ్ర బెటాలియన్ అధికారి సంసార్ సింగ్ అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎన్. సీ. సీ విద్యార్థులందరికి టి. లక్ష్మి దమయంతి ఆదర్శ ప్రాయురాలన్నారు.


సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-పెడన : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా డిప్యూటీ తాసిల్దార్ కట్ట వీరబాబుకు సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పంచల నరసింహారావు వినతి పత్రం శుక్రవారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 12 14 మెమోను రద్దు పరచాలని అలాగే కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. సిఐటియు నాయకులు దాసరి రాంబాబు, ఎస్.కె మతిన్, కే వెంకటేశ్వరరావు, ఎండి రజీన్, జిల్లం సత్యనారాయణ, పిఆర్ నరసింహారావు తదితరులు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.



విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మెన్ చలసాని ఆంజనేయులు అన్నారు. స్థానిక హనుమాన్ జంక్షన్లోని శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్- 2024 శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవం శ్రీ చక్ర మిల్క్ డైరి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ పారిశ్రామిక వేత్త సి.హెచ్ భాషాలతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే, శారీరకంగా దఢంగా ఉండాలని, ఆటలను ఆడాలని, ఆటల ద్వారా జ్ఞాపక శక్తి, ఆలోచనా శక్తి పెరుగుతుందని అన్నారు. చక్రా మిల్క్ డైరీ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేష్, ఎజియమ్ పార్థసారధి, ఆర్ఐ ఉదయ భాస్కర్ , అకడమిక్ కో-ఆర్డినేటర్ వేంకటేశ్వరరావు ,ప్రిన్సిపాల్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో చలసాని ఆంజనేయులు

ఫైరింగ్‌లో మెళకువలు నేర్చుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా మచిలీపట్నం మంగినపూడిలోని గల జిల్లా ఫైరింగ్ రేంజ్ ను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సందర్శించి తర్ఫీదు పొందుతున్న ఏ అర్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రక్రియ గూర్చి పలు సూచనలు తెలియచేసారు. జిల్లా ఎస్పీ స్వయంగా ఫైరింగ్‌లో పాల్గొని ప్రాక్టీస్ చేసే సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. వార్షిక ఫైరింగ్ జరగుతున్న నేపథ్యంలో ఫైరింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్‌లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని అన్నారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.


ఫైరింగ్‌లో పాల్గొన్న ఎస్‌పి

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం చాలా అవసరమని ఎఆర్‌టి మూర్తి పేర్కొన్నారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, నివారణ సంస్థఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సహకారంతో స్టిగ్మా రెడ్యుకేషన్ ప్రోగ్రాం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్స్ బాధితులకు అవగాహన కలిగించి పౌష్టికాహారం అందించారు. టిబి కౌన్సిలర్ ఆరోగ్యం, పిపిటిసిటి కౌన్సిలర్ విజయ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ, చైల్డ్ ఫండ్ ఇండియా పివో కళ్యాణ్, శ్రీనివాసరావు, ఎల్‌డబ్ల్యూఎస్ పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి కోడూరు : మందపాకల, కోడూరు గ్రామాలలో ఆర్‌బికే, సచివాలయ భవనాలను శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపిపి కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీధర్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై దాడులు తగదు : టిడిపి

పజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని ఉంగుటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడుపుగంటి కృష్ణమూర్తిని గుర్తు తెలియని వ్యక్తులు భయభ్రాంతులకు గురిచేయడం వైకాపా అరాచకాలకు పరాకాష్ట అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా పేర్కొన్నారు. ఈ ఉదంతంపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా పరిగణిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మట్లాడారు. గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిలదీసే ప్రతిపక్షం, సామాన్య ప్రజలపై వైసీపీ మూకలు దాడులు, అక్రమ కేసులు, వేధింపులకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి ఉయ్యూరు : పాదయాత్రలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఉద్యోగులను మోసంచేశారని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ ఐక్య వేదిక జేఏసీ నాయకులు ఆరోపించారు. డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన దశలవారి ఉద్యమంలో భాగంగా ఏపీఎన్జీఓస్ ఉయ్యూరు యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదుట భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ నేషన ల్ మజ్దూర్ యూనిట్ అశోసియేషన్ ఉయ్యూరు డిపో కార్యదర్శి పి మురళీకష్ణ, జేఏసీ చైర్మన్ బి వెంకటేశ్వరరావు, ఏపీ ఎన్జీవోస్ ఉయ్యూరు యూనిట్ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, నాయకులు పోతురాజు, జి శ్రీని వాసరావు, శ్రీదేవి, ఉయ్యూరు డిపో అధ్యక్షుడు కెఎస్ రావు, గౌరవఅధ్యక్షుడు రమేశ్. ట్రెజరర్ బీఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు సజీవ దహనం

ప్రజాశక్తి-మోపిదేవి : అర్ధరాత్రి ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పు అంటుకుని మహిళ సజీవ దహనం అయిన విషాద సంఘటన మోపిదేవి లో జరిగింది. మోపిదేవి నుంచి అవనిగడ్డ వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉన్న ప్రజాశక్తి నగర్‌లో గురువారం అర్ధరాత్రి రెండు పూరి ఇల్లు దగ్ధమయ్యాయి. ఒక ఇంటిలో నిద్రిస్తున్న కందుల సీతామహాలక్ష్మి (70) మంటలు అంటుకుని సజీవ దహనమై అక్కడ ప్రాంతం చూపరులకు భయానక వాతావరణాన్ని కల్పించింది. మోపిదేవి ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామా పోస్టుమార్టం అనంతరం సీతామాలక్ష్మి అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు.


సీతామహాలక్ష్మి (ఫైల్)

గేటు మీద పడి యుకెజి విద్యార్థి మృతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మున్సిపల్ పార్క్ గేటు మీద పడి ఓ విద్యార్థి మతి చెందిన సంఘటన శుక్రవారం మచిలీపట్నం బ్రహ్మపురంలో చోటు చేసుకుంది. స్థానిక జవహర్ పబ్లిక్ స్కూల్ లో యుకెజి చదువుతున్న వడ్డి దినేష్ కుమార్ (8) ఇంటి వద్ద ఉన్న మున్సిపల్ పార్కు వద్ద సహచర పిల్లలతో ఆడుకుంటుండగా పార్క్ గేటు ఉడి దినేష్ కుమార్‌పై పడటంతో తలకు బలమైన గాయం అయినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన దినేష్‌ని తల్లి దండ్రులు హుటాహుటిన సర్వజన ప్రభుత్వాస్పత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వైసీపీ నాయకుడు పేర్ని కిట్టు బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


మృతిచెందిన బాలుడు

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి, గుడివాడ రూరల్: గుడివాడ మండలంలో చోరీలకు పాల్పడుతున్న జగదీష్ అనే దొంగను గుడివాడ రూరల్ మండల పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. మండల పరిధిలోని మల్లాయి పాలెం టిడ్కో ఫ్లాట్లు, లక్ష్మీ నగర్ కాలనీలో జగదీష్ చోరీలకు పాల్పడినట్లు రూరల్ సీఐ ఏసుబాబు అన్నారు. దొంగ వద్ద నుండి ఆరు లక్షల 72వేల విలువచేసే 112 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు.



అవనిగడ్డ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ గుడిసేవదుర్గా రమేష్(60) ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన గురువారం తీవ్ర అస్వస్థతకు గురికాగా హుటా హుటిన ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎన్ వి నరసింహారావు తెలిపారు. 1989 లో అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహించారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఆయన ప్రస్తుతం అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతి పట్ల అధ్యాపకులు సింగం దిలీప్ అన్నపరెడ్డి శ్రీనివాసరావు, దుడ్డు కష్ణారావు తదితర అధ్యాపకులు ఆయనకు ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


దుర్గా రమేష్


నందిగామలో...


తిరువూరులో...


వీరులపాడులో...

కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసనలు

ఎన్‌టిఆర్ జిల్లాలో గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె విజయవంతం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కిసాన్ సంయుక్త మోర్చా, అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, కౌలురైతుల సంఘం జాతీయ సమ్మె, గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ర్యాలీలు, సభలు నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, టిఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టియు, టియుసిసి, ఎఐయుటియుసి, సిసిజిఇడబ్ల్యు, ఎఐసిసిటియు, బ్యాంక్‌లు, బీమా సంస్థలు, సంయుక్త కిసాన్‌మోర్చా సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్‌లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొండపల్లి ఆయిల్ అండ్ గ్యాస్ టెర్మినల్స్‌లో పని చేస్తున్న 800 మంది కార్మికులతో కొండపల్లి నుంచి పినపాక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని 16 మండల కేంద్రాల్లో బంద్, నిరసనలు నిర్వహించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఎక్కడ లారీలు అక్కడే నిలిచిపోయాయి. బిఎస్‌ఎన్‌ఎల్‌లో పని చేస్తున్న ఉద్యోగులు వారి భవనం వద్ద సమావేశం నిర్వహించారు. బ్యాంక్‌లు, ఎల్‌ఐసి ఉద్యోగులు నిరసన తెలిపి సమ్మెకు మద్దతునిచ్చారు. సమ్మెకు మద్దతుగా పలుచోట్ల అంగన్‌వాడీలు, ఆశాలు ప్రదర్శనలు చేపట్టారు.

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను సంఘటితంగా తిప్పికొట్టాలని పలు కార్మిక, రైతు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో భాగంగా విజయవాడలో ఆటోలు, వాహనాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత బస్టాండ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన ఏలూరు రోడ్డు మీదుగా లెనిన్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం అక్కడ జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రైతు ఉద్యమం సందర్భంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించిన మోడీ ఆయన సిఫార్సులను మాత్రం అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేస్తోందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. నూతన విద్యా విధానం పేరిట విద్యా వ్యవస్థను సైతం ధ్వంసం చేయాలని చూస్తోందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లను తెచ్చిన మోడీ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుందన్నారు. బిజెపిని దానికి మద్దతునిచ్చే పార్టీలను ఓడించి రాబోయే ఎన్నికల్లో ఈ విధానాల ఓటమికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభకు కె.దుర్గారావు ఎం.సాంబశివరావు, ఎ.రవిచంద్ర అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కె.పోలారి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, ఎఐయుటియుసి నాయకులు కె.సుధీర్, కార్మిక సంఘాల నేతలు దివాకర్, పి.అజయ్‌కుమార్, సిహెచ్.బాబూరావు, ఎ.వెంకటేశ్వరరావు, ఆర్.అజయ్‌కుమార్, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** మండల కేంద్రంలో రైతులు, కార్మికులు వ్యవసాయ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, బాబు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చందర్లపాడు:** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, ఈదర కమల, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ హస్సేన్, షేక్ ఉద్దండు, కనకాల సీతారామమ్మ, కౌలు రైతుల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు గుమ్మళ్ల ఏడుకొండలు, సందేపోగు లింగయ్య పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు:** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గురవయ్య, సిఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు పాల్గొన్నారు. **గంపలగూడెం:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు జానపాటి వెంకటేశ్వరరావు, చెరుకు వీరారెడ్డి, గువ్వల సీతారామిరెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మల్లవరపు కుటుంబరావు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ మున్సిపల్ ఆఫీస్ నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, ప్రజాసంఘాల నాయకులు రవి శేఖర్ ,జంగా దామోదర్ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** మండలంలో దొడ్డ దేవరపాడు, వీరులపాడు, జుజ్జూరు పలు గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు చాట్ల రవి, ఒట్టికొండ పార్థసారథి, కోడూరు పిచ్చేశ్వరరావు, వట్టికొండ చంద్రమోహన్, వాసిరెడ్డి రాధాకష్ణ, లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం:** సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టిసి బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్సీహెచ్ సుప్రజ, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వి వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, ఆర్‌వి పుష్పకుమారి, ఉపాధ్యక్షులు వి శ్రీనివాస్, లాయర్స్ యూనియన్ నాయకులు ఆర్ రమేష్ బాబు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞాన రత్నం, తాపీ వర్కర్ నాయకులు మర్రిపోయిన అప్పారావు, సిఐటియు మండల సెక్రెటరీ షేక్ బాషా పాల్గొన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మ, సునీత, నిర్మల పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పారిశ్రామిక వాడలో హెచ్పీసీఎల్ గ్యాస్ కంపెనీ నుంచి బిపిసిఎల్ గ్యాస్ ప్లాంట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మండల కార్యదర్శి మహేష్, చంద్రశేఖర్, ఎస్ సుందరరావు, శ్రీనివాస్ రెడ్డి, ఇ.కృష్ణ, శేఖర్, రాజశేఖర్ పాల్గొన్నారు. **కంచికచర్ల:** ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిటి నాగుల్‌మీరాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, షేక్ జాహిదా, సుధాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు సోమోజు నాగమణి, రైతు సంఘం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు, ప్రజా సఘాల నాయకులు వివి రాంప్రసాద్, ఆర్ శేషు, ఎ.శివాజీ, దంతాల వెంకటేశ్వర్లు, పి వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** ఎ.కొండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గట్టి వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్, రైతు సంఘం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, ముచ్చింతల వెంకటేశ్వరరావు, రావుల రామకృష్ణ, ధారావతు చిన్న, లక్ష్మయ్య పాల్గొన్నారు. **తిరువూరు:** స్థానిక ఫ్యాక్టరీ సెంటర్ నుండి చీరాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి చీరాల సెంటర్ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎస్‌వి భద్రం, పంతంగి శ్రీనివాసరావు, పర్వతం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గమునకుళ్ల, వావిలాల, ముష్టికుంట్ల, రాజుగూండెం, వావిలాల, గానుగపాడు గ్రామాల్లో ఉన్న సొసైటిలు, సప్తగిరి గ్రామీణ, స్టేట్ బ్యాంకులు, సొసైటీలు పాఠ శాలలు, సచివాలయాల్లో బంద్ చేయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, నాయకులు తాళ్లూరు ఉద్దండు, రాజవరపు వెంకటేశ్వరరావు, మంగళగిరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహశీల్దార్ మాడుగుల రవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, బి రాము, పెంటి వెంకయ్య, రాయల వెంకటి, ఏసుపోగు వెంకటరత్నం పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో...


జగ్గయ్యపేటలో...


మైలవరంలో...


ఎ.కొండూరులో...


చందర్లపాడులో...



వత్సవాయిలో...


రెడ్డిగూడెంలో...


విస్సన్నపేటలో...


గంపలగూడెంలో...



కంచికచర్లలో...


పెనుగంచిప్రోలులో...

గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె విజయవంతం



గుడివాడలో...

రైతాంగానికి తీవ్ర నష్టదాయకమైన నల్ల చట్టాలను రద్దుచేయాలని, కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్ లను రద్దుచేయాలని దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం కృష్ణాజిల్లాలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. హను మాన్‌జంక్షన్‌లో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసిం హారావు పాల్గొని మాట్లాడారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు లోని ప్రధాన కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే శివ నాగేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాల నాయకులు అన్నే సుబ్బారావు, బి రాజేష్, బి కీర్తి నెమ్మది నాగమణి, నెమ్మది, ఆలపాటి ఉష, ఎస్కే ఇస్మాయిల్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శివశక్తి, నాంచారయ్య, శివ, బాజీ, టు వీలర్ బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇబ్రహీం, మురళి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిద్ధినేని ప్రసాద్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** హనుమాన్ జంక్షన్ ప్రధాన కూడలిలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కార్యవర్గ సభ్యులు, నిరసన ధర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దేశ రాజధాని ఢిల్లీకి వస్తున్న రైతులపై హేయమైన పద్ధతిలో సాయిధ దళాల చేత దాడులు చేయించటం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని,కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని,సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టపరిహారాలు, బీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భూ యజమానులకు తీవ్ర నష్టం చేసే భూహక్కు చట్టం 2023 ను ఉపసంహరించాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాహితులకు పూర్తి పునరావాసం, నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, బాపులపాడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల సిఐటియు నాయకులు బేతా శ్రీనివాసరావు, నల్లిఆంజనేయులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, వివిధ రైతు సంఘాల నాయకులు పుట్టా సురేష్, అట్లూరి శ్రీనివాసరావు,మొవ్వ వేణుగోపాల్, కలపాల రాధా కష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** రైతాంగానికి తీవ్ర నష్టదాయకమైన నల్ల చట్టాలను రద్దు చేయాలి, లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కష్ణాజిల్లా సిఐటియు అధ్యక్షులు సిహెచ్ రవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా కోనేరు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మతోన్మాద, ప్రజావ్యతిరేక పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ఏఐటియు సి నాయకులు లింగం పిలిప్, ఈశ్వరరావు, బిఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, ఏఐటీయూ నాయకులు వెంకటరామయ్య, ఐఎన్ టి సి నాయకులు మతిన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జై రావు, ఎండి యూనస్, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టి చంద్రపాల్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్త పిలుపుమేరకు డివిజన్ అధ్యక్షుడు జె. సుధాకర్ అధ్యక్షతన జరిగిన నిరసన ప్రదర్శనలో అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కేంద్రం గత తొమ్మిది సంవత్సరాలలో చొరవ చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు టి. చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, వి ఆర్ ఎన్ ఠాగూర్, బి హెచ్.మాధుర్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - చల్లపల్లి.** స్థానిక ప్రధాన కూడలిలో వామపక్ష నేతలు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు మర్రాపు పోలి నాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, జిల్లా కవులు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ నాయకులు మేడంకి వెంకటేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా మండల సిపిఎం నాయకులు నంద్యాల ప్రభు, వెనిగళ్ళ వసంతరావు, బళ్ళా వెంకటేశ్వరరావు , గోళ్ళ సాంబశివరావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** కేంద్రంలోని బిజెపి మతోన్మాద, ప్రజావ్యతిరేక పార్టీని ఓడించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. 13 నెలల పాటు దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగం చేసిన వీరోచిత పోరాట ఫలితంగా వ్యవసాయ రంగంలో తీసుకొని వచ్చిన నల్ల చట్టాలను పార్లమెంటులో ఉపసంహరణ చేస్తామని ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సాంబశివరావు, అవుటపల్లి సాంబయ్య, మల్లంపల్లి జయమ్మ, ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** కత్తివెన్ను సెంటర్లో రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఎ.పి రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు నెక్కంటి నాగేశ్వరరావు , గుండుపల్లి నాగరాజు వడ్డీకాసుల వంగా అంకాని శ్రీనివాసరావు,ఎద్ది సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు నాగిశెట్టి కష్ణమూర్తి, సిఐటియు నాయకులు కే డేవిడ్ బలగం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి. చల్లపల్లి.(నాగాయలంక)** : నాగయలంక ప్రధాన కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర కార్యక్రమం నిర్వహించారు. ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూర్రాపు పోలి నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, ప్లాట్ రిక్షా యూనియన్ నాయకులు సిహెచ్ రాజారావు,పి .కోటినాగులు, సిఐటియు మండల అధ్యక్షురాలు టి నిర్మల జ్యోతి, టీ రాణి మధ్యాహ్నం భోజనం పథకం కార్మిక యూనియన్ నాయకురాలు, ఆటో యూనియన్ నాయకులు బి రామకృష్ణ పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు ఎన్టీఆర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్. కే నాగభూషణం, ఇంటి రాజు. కే లక్ష్మణ, తోడేటి ఆదిశేషు, రామస్వామి, నాగ సావిత్రి. కే ఉమారాణి. మరియు బిల్డింగ్ ఆటో కార్మికులు రైతు కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** పోరంకి సెంటర్. నుండి తాడిగడప సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జిల్లా నాయకులు, రైతు సంఘం కార్యదర్శి వెలగపూడి ఆజాద్, కాంగ్రెస్ పార్టీ కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు కిలారు వెంకటరత్నం, కష్ణాజిల్లా సిఐటియు నాయకులు. ఉప్పాడ త్రిమూర్తులు, సిపిఎం నాయకులు ఎస్.కె కాసిం, సిపిఐ పెనమలూరు నియోజకవర్గం కార్యదర్శి మున్నంగి నరసింహారావు, ఐద్వా.మహిళా సంఘం పెనమలూరు మండలం కార్యదర్శి పుసులూరి పాతళలకి పెనమలూరు మండలం సిఐటియు నాయకులు గొలుసు వీరయ్య , రైతు సంఘం నాయకులు నారిన వెంకటరావు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు యలమలసరళ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు సెంటర్లో కార్మిక రైతు సంఘ నాయకులు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి రంగారావు, సీఐటీయూ, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘల నాయకులు జె. రవి, ఎం. చంటి, పి. దుర్గారావు, వై. జోజి, కె. మురళి, వేమూరి. నాగేశ్వరావు,కె. నాంచరయ్య పాల్గొన్నారు.**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు మండలంలో మండల కార్యదర్శి సేలం ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఏమినేని సాంబయ్య, కొండలు వివిధ రైతు సంఘాల నాయకులు సిపిఎం నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : వామపక్ష నాయకులు కార్మికులు, రైతు సంఘల నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఆర్‌డివో కార్యాలయంవద్ద ఆందోళన నిర్వహించి కారాలయం ఏఓ బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు ఆర్‌సిపి రెడ్డి గూడపాటి ప్రకాష్‌బాబు, టిడిపి రాష్ట్ర రైతు నాయకుడు చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, లారీ అసోసియేషన్ నాయకులు గుత్త చంటి, సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, లారీ వర్కర్‌ఎస యూనియన్ నాయకులు బుద్ధా చంటి, ప్రసాదు, రైతు సంఘం నాయకులు శొంఠి ఉమా మహేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జోన్స్, సీతారామయ్య, శ్యాంప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రేపాని కొండ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు మండలం ప్రధాన కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర కార్యక్రమం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.వి. గోపాలరావు, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బట్రాజు చంద్రమ్మ, ఎస్కే మస్తాన్ భాష డి ఇందిర కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి ఉమా సాయిరాం, వివిధ సంఘాల నాయకులు చాలా కొండబాబు, కోలపల్లి నాగరాజు, నున్న శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : నాగాయలంక ప్రధాన కోడలిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్టి డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరిముల్ల, ప్లాట్ రిక్షా యూనియన్ నాయకులు సిహెచ్ రాజారావు, పి కోటి నాగులు, సిఐటియు మండల అధ్యక్షురాలు టి నిర్మల జ్యోతి, టీ రాణి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయ కులు ఆటో యూనియన్ నాయకులు బి రామకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు కొల్లి వెంకటరామయ్య, నాగేంద్ర, కౌలు రైతు సంఘం అధ్య క్షులు సొంటి లక్ష్మణరావు, బసవరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు


అవనిగడ్డలో...


బంటుమిల్లిలో..


చల్లపల్లిలో...



గూడూరులో...


పామర్రులో...


పమిడిముక్కలలో...


పెనమలూరులో...



తోట్లవల్లూరులో...


ఉయ్యూరులో..


కంకిపాడులో...

19న నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ పరిదిలోని కెవెల్ రావు హెడ్‌వాటర్ వర్క్స్‌లో ఉన్న 8 ఎంజిడి, 5 ఎంజిడి (కొత్త ప్లాంట్)కి సంబంధించిన 900 ఎంఎం డయ పంపింగ్ మెయిన్ పైప్‌లైన్, క్రొత్తగా వేసిన 500 ఎంఎం డయ పంపింగ్ మెయిన్ పైప్‌లైన్ (40వ డివిజన్లో నిర్మించిన కొత్త లారీ స్టాండ్ రిజర్వాయర్ ఇన్లెట్)కు ఇంటర్ కనెక్షన్ పనులు జరుగుతున్నందున ఈనెల 19వ తేదీ సాయంత్రం పలు ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలుపుదల చేయనున్నారు. జివిఆర్ నగర్, వాంబేకాలనీ -1, వాంబేకాలనీ -2, ఉడా కాలనీ, కండ్రిక గ్రామం, ఆంధ్రప్రభ కాలనీ, న్యూ రాజా రాజేశ్వరి పేట, అజిత్ సింగ్ నగర్-1, అజిత్ సింగ్ నగర్-2, అజిత్ సింగ్‌నగర్-3, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, శాంతినగర్, ఎన్ఎస్‌సి బోస్ నగర్, ప్రైజర్ పేట, టన్నెల్ బూస్టర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదు. డైరెక్ట్ వాటర్ సప్లై ప్రాంతాలైన కేదారాశ్వరపేట, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, వాంబేకాలనీ, శాంతినగర్, సింగ్ నగర్, కెవెల్ రావు నగర్, మిల్క్ ప్రాజెక్ట్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుంది. అందువల్ల ఆయా ప్రాంతాల్లోని వారు ఈ విషయాన్ని గమనించాలని నగర పాలక సంస్థ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ ఉదయం నీటి సరఫరా పునరుద్ధరణ జరుగుతుంది.

మూడో దశ రీసర్వే వేగవంతం : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : మూడో దశ ర్వీసర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న రీసర్వే మూడో దశ పనుల ప్రగతి, ఆరోగ్యం వైద్య కుటుంబ సంక్షేమం, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఉపాధి హామీ పనుల్లో భాగంగా కరువు మండలాల్లో వేజ్ జనరేషన్ తదితర అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించారు. నగరంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రీసర్వే పూర్తైన 107 గ్రామాల్లో 1,44,640 సరిహద్దు రాళ్లను పాతే ప్రక్రియను చేపట్టామన్నారున. వీటిలో 57కు పైగా గ్రామాలు పూర్తిచేయగా, మిగిలిన వాటిని ఈనెల 18 లోగా పూర్తిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని 16 మండలాల్లో 300 గ్రామాల్లో మూడు దశల్లో రీసర్వే చేపట్టగా అన్ని గ్రామాల్లోను డ్రోన్ ప్లై పూర్తిచేశామన్నారు. ఇప్పటికే 102 గ్రామాలు రీసర్వే పూర్తయి 13వ నోటిఫికేషన్ పూర్తి చేశామన్నారు. జిల్లాలో 1,96,748 ఉపాధి హామీ జాబ్ కార్డులను పంపిణీ చేశామన్నారు. కరువు మండలాలైన గంపలగూడెం, తిరువూరుల్లో ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో వి. శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, డీఎంహెచ్‌ఓ డా.ఎం.సుహాసిని, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. జె.సుమన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

భారాలు లేకుండా విఎంసి బడ్జెట్

రూ.16.84 కోట్లతో 124 పనులు, సెంట్రల్ నియోజకవర్గంలో రూ.14.77 కోట్లతో 85 పనులు చేపట్టి, వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్ల విస్తరణ, డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు, సంపుల నిర్మాణం పనులను రూ.3 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా రూ.12.50 కోట్లతో 24/7 నీటి సరఫరా అభివృద్ధికి 53 కిలోమీటర్ల పరిధిలో 10 వేల కనెక్షన్లు మంజూరయ్యాయని, వాటి పనులు జరుగుతున్నాయని చెప్పారు. నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు- జగనన్న కాలనీల నిర్మాణం జరుగుతోందన్నారు. సింగ్‌నగర్ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. జగనన్న హరిత వనాలను సైతం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఎయిర్‌పోర్టు కారిడార్ అభివృద్ధి, విఎంసి నూతన కార్యాలయం భవనం ఏర్పాటు, మూడు సర్కిళ్ల పరిధిలో సచివాలయ భవనాలు, ఇతర షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేనా?

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. దీనికి కొద్ది రోజులు ముందు ఈనెల మూడో వారంలోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన లబ్ధిదారులకు సంబంధించిన కన్వేయన్స్ డీడ్‌లను అధికార వైసిపి ప్రజాప్రతినిధులు పంపిణీ చేయడానికి పెద్దఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిదారుల ఓట్లను రాబట్టే వ్యూహంలో భాగంగా ఈ పంపిణీ జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు ఏ మేరకు అధికార పార్టీకి ఓట్లను తీసుకువస్తుందనేది ఎన్నికల తర్వాతగాని తెలియదు.

బర్డ్ ఫ్లూ కలవరం

ఒడిదుడుకులు ఎదుర్కొన్న గుడ్ల మార్కెట్ ఈ ఏడాది ఒకింత కుదటపడింది. ఒక్కో గుడ్డు ధర మార్కెట్లో రూ.6 వరకు విక్రయిస్తున్నారు. తాజా పరిణామాలతో ట్రేడర్లు గుడ్ల కొనుగోళు నిలిపినట్లు తెలిసింది. ఈక్రమంలోనే గుడ్డు ధర దిగజారిపోతుందని ఫౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. చికెన్‌కు ఉత్పత్తులకు అవసరమైన 4 లక్షల వరకు బాయిలర్ కోళ్లు పెంపకం జరుగుతోంది. ఒక్కో కోడి 50 రోజులు పెంచితే 2 కిలోల చికెన్ ఉత్పత్తి అవుతుంది. కిలో మాంసం ఉత్పత్తికి అన్ని (మేత, పిల్ల కొనుగోలు, షెడ్ నిర్వహణ శ్రమ) ఖర్చులు లెక్కిస్తే రూ.100కుపైగా వ్యయం అవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో చికెన్ ధరలు దిగజారుతుందని ఆందోళన చెందుతున్నారు.

ముందస్తు జాగ్రత్తలు

బర్డ్ ఫ్లూకి కారణమైన హెచ్ 5, ఎన్ 1 వైరస్ చలికాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. దేశంలో ఒక ప్రాంతంలో వచ్చినా గాలిలో ఇతర ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదం ఉంది. 2005లో దేశంలోని ఇతర ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ ప్రభావం కృష్ణాజిల్లా ప్రాంతంలోని ఫౌల్ట్రీ పరిశ్రమపై పడింది. ఆ రోజుల్లో కోడి కిలో రూ.7లకు కూడా కొనేవారు లేకుండా పోయారు. చాలా మంది ఫౌల్ట్రీ రైతులు దివాళా తీశారు. తాజాగా మళ్లీ నెల్లూరులో ఈ వ్యాధి చోటుచేసుకోవడం రైతులను ఆందోళకు గురిచేస్తోంది. తాజా పరిణామాలతో ఈ ప్రాంతాల్లో వ్యాధి సోకకుండా ముందుగానే కోళ్లకు వ్యాక్సిన్‌లు అందించేందుకు సిద్ధపడుతున్నారు. షెడ్ల నిర్వహణలోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆక్వా చెరువులు, పౌల్ట్రీలు ఉన్న ప్రాంతాలతోపాటు వలస పక్షులు వచ్చే ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపించే అవకాశాలు ఉంటాయని జిల్లా పశు సంవర్ధక అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు.

ఉద్యోగుల వివరాలను వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన డ్రాయింగ్ ఆఫీసర్లు ఆయా శాఖలకు చెందిన ఉద్యోగస్తుల వివరాలను ఎంప్లాయిస్ డేటా వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. ఇంకా అప్లోడ్ ప్రక్రియ పూర్తిచేయని అధికారులు శనివారంలోగా వివరాలను నమోదు చేయాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై ఎన్నికల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

నేడు సచివాలయాల వద్ద రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం నుండి సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల వద్ద మిగిలిన కార్డుదారులకు సమాచారం ఇచ్చి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తారని జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రైస్ కార్డుదారులందరు జిల్లాలోని రేషన్ పంపిణీ వాహనాల ఆపరేటర్లు శనివారం మధ్యాహ్నం వరకు కార్డుదారుల ఇంటి వద్దకు, మధ్యాహ్నం నుండి గ్రామ/వార్డు సచివాలయల వద్ద మిగిలిన కార్డుదారులకు సమాచారం అందించి నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
శనివారం 17 ఫిబ్రవరి 2024

రాబోయే రెండేళ్లలో

అణు, శాటిలైట్ రంగాల్లో భారత్ ముందంజ

- ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి
- శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజ్ రజితోత్సవ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాబోయే రెండేళ్లలో అణు, శాటిలైట్ రంగాలలో భారతదేశం అద్భుతశక్తిగా మారనున్నదని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి.సతీష్ రెడ్డి అన్నారు. స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ రజితోత్సవ వేడుకలు శుక్రవారం రంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సతీష్ రెడ్డి, విశిష్ఠ అతిథిగా రాష్ట్ర పూర్వ ఐటి సలహాదారులు, సీఎం డి వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి విచ్చేశారు. వీరికి ఎన్.ఎస్.ఎస్. బ్యాండ్ ద్వారా గౌరవ ఆహ్వానం పలికారు. ఫాదర్ ఆఫ్ ఎస్.ఆర్.జి.ఈ.సి. శేషాద్రి రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అతిధులు, కళాశాల యాజమాన్య సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల్లో భారత దేశం అభివద్ధి పథంలో ఏవిధంగా ముందుకు దూసుకు పోతుందో సోదాహరణలతో వివరించారు. ప్రస్తుతం భారత దేశం క్లిష్టమైన సాంకేతిక లో స్వావలంబనే లక్ష్యంగా ఎగుమతిని తగ్గించుకుని, దిగుమతులు చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. విశిష్ట అతిధి డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉందని, తదనుగుణంగా ప్రణాళికలు రచించుకోవాలని హితవు పలికారు. 25 సంవత్సరాల ఎస్ ఆర్ జిఇసి అభివద్ధి చెందిన వివిధ విషయాలతో కూడిన కళాశాల సంగ్రహ చరిత్రతో కూడిన


మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

పుస్తకావిష్కరణను సతీష్ రెడ్డి ఆవిష్కరించారు. మధ్యాహ్నం జరిగిన అష్టావధాన కార్యక్రమంలో త్రిభాషా మహా సహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, రజతోత్సవ వేడుకల కన్వీనర్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరు పల్లి నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ ముసునూరి శ్రీనివాస రావు, కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ వల్లూరు పల్లి సత్యనారాయణ కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరు పల్లి రామకష్ణ, గవర్నింగ్ బాడీ సభ్యులు వల్లూరుపల్లి వెంకట కిరణ్ తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

ముగిసిన 'పల్లెబాట'

ప్రజాశక్తి-పెదపారుపూడి : పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో పెదపారుపూడిలో నిర్వహిస్తున్న పల్లె బాట కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) సూరపునేని వెంకట సత్యనారాయణ సర్పంచి కొల్లూరి అనూష కలపాల కిషోర్ పాల్గొన్నారు

వీఆర్వోల సంఘం అధ్యక్షునిగా పరసా గోవిందరాజులు

ప్రజాశక్తి-పెడన : పట్టణ, రూరల్ మండలంలోని వీఆర్వోల సంఘ అధ్యక్షునిగా పరసా గోవింద రాజులు శుక్రవారం ఎన్నికయ్యారు. విఆర్ఓ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి ఎండి మౌలాలి అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ తోటి ఉద్యోగులకు ఎటువంటి సమస్య వచ్చినా చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా రుద్ర గణేశ్వరరావు, కార్యదర్శి శాఖీరుల్ల, సంయుక్త కార్యదర్శి సభ్యులుగా పార్వతి, రత్నకుమారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరందరినీ తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.

హామీలు అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మున్సిపల్ కార్మికులకు సమ్మె పోరాటం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవో రూపంలో ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం జిల్లా గౌరవ అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత డిసెంబర్ 26వ తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు కార్మికుల సమస్యలపై సమ్మె చేయగా సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ నేటికి అమలు చేయలేదన్నారు. వెంటనే కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఇన్ మచిలీపట్నం కమిటీ సభ్యులు జూటూరు శ్రీనివాసరావు,సంగారెడ్డి కోటేశ్వర రావు, సంతోష్ రావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్::జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని డీఎస్పీ జయసూర్య సూచించారు. మండల కేంద్రమైన బాపులపాడు, కానుమోలు, దంటగుంట్ల, కాకులపాడు, తిప్పనగుంట తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను, పరిసరాలను ట్రైనీ డీఎస్పీ వేదశ్రీ, సీఐ నరసింహమూర్తితో కలిసి ఆయన శుక్రవారం కేంద్రాలలోని వసతులు, శాంతి భద్రతలను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూట్ మ్యాప్ పక్కాగా ఉండాలని, పోలీస్ బందోబస్తు, పటిష్ట భద్రత చేపట్టాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలతో పాటు పోలీసు రికార్డుల్లోని వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఘర్షణలు సష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రయత్నించినా చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ట్రైనీ డీఎస్పీ వేదశ్రీ, సీఐ నరసింహమూర్తి, ఎస్సై జనార్ధన్, ఆర్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హంసలదీవిలో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-కోడూరు : తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధిగాంచిన హంసలదీవి పవిత్ర సంగమ ప్రదేశం అభివద్ధికి ఆమడ దూరంగా ఉందని, సంఘమ ప్రదేశ అభివద్ధి పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని కోడూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24న మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా పవిత్ర సింధూ స్నానాలు ఆచరించేందుకు అనేక ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు హంసలదీవికి తరలి వస్తారన్నారు. కానీ ప్రస్తుతం ఆ ప్రాంతానికి వెళ్లేందుకు స్నానాలు ఆచరించేందుకు స్థానిక అధికారులు సరైన వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి హంసలదీవి పవిత్ర సింధూ స్నానాలకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసి పవిత్ర సంఘమ ప్రదేశానికి భక్తులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూతబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత జనవరి నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ అయిన తర్వాత 21,880 ఫారం 6, 7, 8 దరఖాస్తులు అందాయన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి విచారణ జరిపి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 9,612 దరఖాస్తులను పరిష్కరించామని అందులో 8,603 దరఖాస్తులను అంగీకరించా మన్నారు. జిల్లాలో ఓటర్లుగా నమోదైన వారు ఓటర్ల జాబితాలో వారి పేరును ఒకసారి పరిశీలించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా వారి పరిధిలో విస్తతంగా ఓటరు తమ ఓటు ఉందా లేదా చూసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం బిజెపి, ఐ ఎన్ సి, సిపిఐ ఎం, బీఎస్పీ ప్రతినిధులు షేక్ శిలార్ దాదా, ఎస్ యశ్వంత్, దాసు, దిలీప్ కుమార్, పివి గజేంద్రరావు, అబ్దుల్ మతిన్, కొడాలి శర్మ, సౌదాద్ బాలాజీ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దుర్గా కిషోర్, శ్యామ్ పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వైద్యసేవలందించేందుకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని మమతల పందిరి వ్యవస్థాపకుడు లంక రమేష్ తెలిపారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని పీఏసీఎస్ ఆవరణలో అను హాస్పిటల్స్ సహకారంతో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వద్ధులకు గుండె, నరములు, తదితర సమస్యలపై పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వీరవల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామ సచివాలయం-1 వద్ద "జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజలకు అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందించారు. ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఈవోపీఆర్టి దిలీప్ కుమార్, పీహెచ్‌సి వైద్యులు డాక్టర్ వేణుగోపాల్ నాయక్, డాక్టర్ యశస్విని, పంచాయతీ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు పెనుమాల పూర్ణ కవితపాల్గొన్నారు.

'అడుగుదాం ఆంధ్ర' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : తెలుగుయువత జిల్లా అధ్య క్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో ఈనెల 25న ఉయ్యూరులో నిర్వహించనున్న అ డుగుదాం ఆంధ్రా బహిరంగ సభ పోస్టర్ను శుక్రవారం విడుదల చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఓపీఎస్, జాబ్ క్యాలెండర్, యువతరానికి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోపోవడాన్ని ప్రశ్నిస్తూ ఆడుగుదాం ఆంధ్రా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమాన్ని నిరుద్యోగ యువకులు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు జయప్రదం చేయాలన్నారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరా వు, జంపన వీరశ్రీనివాస్, రాజుపాటి ఫణి, పలియాల శ్రీనివాస్, పైడయ్య, బూరెల నరేశ్, భాస్కర్, అజ్మతుల్లా, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వం పేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని నాలుగవ సచివాలయం పరిధిలో బంధలాయి చెరువు గ్రామంలో నూతనంగా రూ 26.8 లక్షల వ్యయంతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా విద్యా వైద్య రంగాలలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, జడ్పిటిసి చింతలపూడి



లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, కమ్మిలి కష్ణమూర్తి కుమార్తె కోసూరి అరుణ, ఎంపీడీవో ఎం మరియా దేవి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జొన్నపాడులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : నందివాడ మండలం జొన్నపాడులో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వెనిగండ్ల రాము గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కొల్లి పెదబాబు ,యార్లగడ్డ రవి, చాట్రగడ్డ రవి ,కాకరాల సురేష్ పాల్గొన్నారు.

దళిత మహిళలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మహిళల విస్తృత సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళి అధ్యక్షతనశుక్రవారం జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాట్లాడుతూ.. సమాజంలోని దళిత మహిళలు అన్ని విధాలుగా అణచివేతకు గురౌతున్నారని, అత్యా చారాలకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు దళిత "మహిళల కు రక్షణ కల్పించాలన్నారు. మార్చి 8వ తేదీన అరుంధతి దళిత మహిళ మహా సభ విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉంగుటూరు ఎంపీపీ వడ్లమూడి సరోజనీ మాట్లాడుతూ మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, తేలప్రోలు సర్పంచ్ లాం దిబోరా, నాయకులు, కంచర్ల సుధాకర్, రాపాక, వెంకటేశ్వరరావు బెజవాడ. పుల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సమ్మేళనంలో పిబి సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రాష్ట్రస్థాయి కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల సమ్మేళనంలో మొగల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు వివిధ పోటీలలో ప్రతిభ కనపరచి పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. మొగల్‌రాజపురంలోని పిబి సిద్దార్ధ కళాశాల కాన్ఫరెన్స్‌హాల్ నందు శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ఎంఎస్‌సి డేటా సైన్స్ చదువుతున్న పి.మేఘన, ఎం.శ్రియ కోడింగ్ అండ్ డీబగ్గింగ్‌లో ప్రథమ స్థానం


ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

సాధించిందని తెలిపారు. అలాగే షేక్ ఉబైద్ కోడింగ్ అండ్ డీబగ్గింగ్‌లో ద్వితీయ స్థానం, బియస్సీ చదువుతున్న జయప్రకాష్, కమలాకర్, దీపికా టెక్నికల్ క్విజ్‌లో ప్రథమ స్థానం, ఎంసిఎ విద్యార్థులు ఏ.ఎన్.శివకుమార్, జి.జగదీష్, ఐ.శివాజిటెక్నికల్ క్విజ్‌లో ప్రథమ స్థానంసాధించారని తెలిపారు. ఎంయస్సీ డేటా సైన్స్ చదువతున్న ఫోటోగ్రఫీలో ప్రథమ స్థానం సాధించగా, మరో విద్యార్థిని ఎం.గాయత్రి పాటల పోటీలలో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ డాక్టర్ రాజేష్ సి జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవికిరణ్, యుజి ఇన్‌ఛార్జి కె.సుధీర్ విద్యార్థులను అభినందించారు.

కబడ్డీ పోటీల్లో క్రాంతి విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కొండపల్లి క్రాంతి హైస్కూల్ విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. పదో తరగతి విద్యార్థి మోహన్ అన్ని మ్యాచ్‌ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్లేయర్ ఆఫ్ ద ఓవరాల్ సిరీస్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీ మోహన్ మాట్లాడుతూ తమ విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.



తుపాను బాధితులకు సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఇటీవల సంభవించిన తుపాను వల్ల నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం శుక్రవారం మండలంలోని జయంతీపురం గ్రామా ప్రజలకు లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయపేట ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ రాజ కేశవ ప్రసాద్ బాధితులకు కుట్టుమిషన్లు, గ్రైండర్లు, సైకిళ్లు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ జెఎన్ శంకర్ గుప్తా, చక్రధర్, కొల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ది రాంకో సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జయంతిపురం కర్మాగారంలో కే అగ్రహారం గ్రామస్తులకు విద్యుత్ దీపాలు రాంకో సిమెంట్ యాజమాన్యం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ, ఫరూక్ మహమ్మద్, సీనియర్ డిజిఎం హెచ్‌ఆర్ శ్రీ రామకృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.




వెయ్యి మందికి అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక కొత్తపేట కోమల విలాస్ సెంటర్‌ను కొరగంజి శేఖరబాబు చౌక్‌గా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదం మేరకు మార్చిన సందర్భంగా కొరగంజి శేఖరబాబు బ్రదర్స్, కుటుంబ సభ్యులు వెయ్యి మందికి వస్త్ర పంపిణీ, అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , పశ్చిమ వైసీపీ ఇంచార్జ్ షేక్ ఆసిఫ్, వైసీపీ రాష్ట్ర నాయకులు లింగమనేని శివరామ ప్రసాద్, శ్రీనన్నదళం రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్, యువనాయకులు కొరగంజి చక్రవర్తి, ఎన్‌వి.రావు, మరుపిళ్ళ హనుమంతరావు, పాల్గొన్నారు.



గంజాయి బ్యాచ్ ఆగడాలపై వినతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: గంజాయి ముఠా, బ్లేడ్ బ్యాచ్‌లను అరికట్టాలని, వన్‌టౌన్ మిల్క్ ప్రాజెక్టు, లంబాడిపేట, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, నైజాం గేటు సెంటర్, ఫోర్‌మెన్ బంగ్లా, వించిపేట, ప్రాంతాలలో, రాత్రివేళలో పెట్రోలింగ్ చేసి గస్తీని ముమ్మరం చేయాలని కోరుతూ భారత ఐక్య యువజన సమాఖ్య (యువైఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేట సిఐ టి.గణేష్‌కి యువజన నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువైఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ కాసాని గణేష్‌బాబు మాట్లాడుతూ రాత్రి వేళ కూలీ పనులు చేసుకుని తిరిగి ఇళ్లకు వస్తున్న కార్మికులను బెదిరించి వారి వద్ద డబ్బులు, సెల్‌ఫోన్లు అపహరిస్తున్న బ్లేడ్ బ్యాచ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి కనకరాజు, సోంపల్లి రాజు, ప్రత్తిపాటి అజయ్ పాల్గొన్నారు.



ఐడిబిఐ వన్‌టౌన్ బ్రాంచ్ ప్రారంభం


ఐడిబిఐ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ప్రవీణ్ కుమార్ జైన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ వన్‌టౌన్‌లో ఐడిబిఐ నాల్గో శాఖను శుక్రవారం ఐడిబిఐ చీఫ్ జనరల్ మేనేజర్ శరత్ కామత్, జోనల్ మేనేజర్ వి. వాసుదేవన్. గోల్డ్ మెడల్ సంస్థ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ జైన్, కష్ణవేణి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ ప్రెసిడెంట్ బచ్చు ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శరత్ కామత్, వాసుదేవన్ మీడియాతో మాట్లాడుతూ మంచి ప్రజాదరణతో ఐడిబిఐ బ్యాంకు నడుస్తుందని చెప్పారు. విజయవాడలో పోరంకి వద్ద, స్టెల్లా కాలేజ్ వద్ద, గవర్నర్ పేటలోనూ తమకు బ్రాంచ్‌లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ రీజినల్ మేనేజర్ సాయి కష్ణ, వన్‌టౌన్ బ్రాంచ్ మేనేజర్ మాదాసు అప్పలరాజు. బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వడ్డి సురేంద్రబాబు, ఆపరేషనల్ మేనేజర్ తుమ్మపూడి శిరీష పాల్గొన్నారు.



ఒబిసి రాష్ట్ర చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) ఒబిసి రాష్ట్ర చైర్మన్‌గా రంగనాథ్‌ను నియమించినట్లు పార్టీ జాతీయ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. గుంటూరుజిల్లా మంగళగిరికి చెందిన పరసా రంగనాథ్‌ను నియమించినట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు కేంద్ర మంత్రి రాందాస్ అతవాలే సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓబీసీలను బలోపేతం చేయాలని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఓబీసీల సమస్యల పరిష్కార దిశగా శ్రమించాలని తెలియచేసినట్లు తెలిపారు.

నేడు హెచ్‌సిఎల్ క్యూ నియామక డ్రైవ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: హెచ్‌సిఎల్ క్యూ విజయవాడ క్యాంపస్ నందు ఈనెల 17వ తేదీన ఉద్యోగాల ఎంపికలకు సంబంధించి నియామక డ్రైవ్ నిర్వహించనున్నట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ అన్నారు. నగరంలోని హెచ్‌సిఎల్ సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతోనే ఈడ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. టెక్నాలజీ రంగంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల పని అనుభవం ఉన్న ప్రొఫెషనల్స్ కోసం హెచ్‌సీఎల్ టెక్ నియామక డ్రైవ్ నిర్వహిస్తుందని తెలిపారు. హెచ్‌సిఎల్ క్యూ విజయవాడ క్యాంపస్ 2020 ఫిబ్రవరి 14వ తేదీన ప్రారంభించబడిందని అప్పటి నుండి ఉద్యోగాలకు సంబంధించి నియామక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఈసారి పెద్ద ఎత్తున 500 మందికి ఉపాధి కల్పించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

కీర్తిలాల్స్‌లో వివాహ కలెక్షన్ ప్రారంభం

ప్రజాశక్తి విజయవాడ అర్బన్: ప్రముఖ ఆభరణాల సంస్థ కీర్తిలాల్స్ 'బంధన్' పేరుతో సరికొత్త వెడ్డింగ్ కలెక్షను ప్రారంభించింది. నగరంలోని స్టోర్ లో ప్రారంభం సందర్భంగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ మాట్లాడుతూ వివాహం సందర్భంగా ధరించే ప్రత్యేక వజ్రాభరణాల కలెక్షన్ తమ వద్ద సూక్ష్మంగా రూపొందించబడిందన్నారు. 'బంధన్' నిశ్చితార్థం, మెహంది, సంగీత్ నుండి పెళ్లి రిసెప్షన్ వరకు వధువు యొక్క ప్రత్యేక ప్రయాణంలోని ప్రతి క్షణాన్ని చక్కగా తీర్చిదిద్దడానికి చాలా సూక్ష్మంగా తీర్చిదిద్దబడిందన్నారు.


వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న శ్రావణ్ కుమార్, సత్యబాబు

ప్రజా వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజా వైద్యశాల ఎమ్‌డి డాక్టర్ వాండ్రాసి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో మూడో నూతన శాఖ రామరాజ్యనగర్ ఫ్లైఓవర్ కింద వున్న కనకదుర్గమ్మ గుడి వద్ద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్, న్యూరో, గైనకాలజి, ఫిజియోథెరపీ, దీర్ఘకాలిక వ్యాధులు, సీజనల్ వ్యాధులు, గుండె, నేత్ర, దంత, మధుమేహం మొదలైన వ్యాధులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ డి.అనిల్ కుమార్, డాక్టర్ స్వాతి కామేపల్లి, డాక్టర్ డి.రమ్య డాక్టర్ ఎం.హరిహరన్, డాక్టర్ కె.పధ్వీరాజ్, డాక్టర్ వినయ్ ప్రత్తిపాట, డాక్టర్ దీప్తి, డాక్టర్ రూపిక, వాసన్ ఐ బ్యాంక్ రవి వైద్యసేవలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పశ్చిమ సమన్వయకర్త షేక్ ఆసిఫ్, జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌ఎసి) స్వదేశీ ఇ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ సంయుక్తంగా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ వేద్ తివారి తెలిపారు. నగరంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. విద్యార్థులు, ఔత్సాహిక అభ్యర్థులు, ఇ కామర్స్ ,రిటైల్ వేర్ హౌసింగ్ రంగాలలో వృత్తిని కొనసాగించేందుకు అవసరమైన విలువైన నైపుణ్యాలను అందించేందకు అనుభవజ్ఞులతో శిక్షణ అందిస్తుందని తెలిపారు. శిక్షణ అందించడంతో పాటు అవసరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారుల నిలదీత


నందిగామ మండల సమావేశంలో సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సర్పంచులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల పరిధిలోని సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నందిగామ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి ఆకుల హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. మంచినీటి ఎద్దడి పెరిగిందని, తక్షణమే బోర్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని తొర్రగుడిపాడు సర్పంచ్ చెరుకూరి హైమారావు డిమాండ్ చేశారు. తాగునీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్ల ద్వారా మంచి నీరు అందించాలని కోరారు. ఇళ్ల స్థలాలు లేవుట్లలో అక్రమాలు జరిగాయని విచారణ చేయాలని కోరారు. గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభోత్సవాలకు ప్రొటోకాల్ పాటించటం లేదని, ఎంపిటీసి, సర్పంచులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దాములూరు సర్పంచి గాదెల రామారావు మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో ఖర్చు చేస్తున్న జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, గ్రామాలలో రక్షిత మంచి నీటి ట్యాంకులకు మరమ్మతులు చేయకుండా పైపులైను వేయటం వల్ల ఉపయోగం ఏమీ లేదన్నారు. కొణతమాత్మకూరు సర్పంచి మేడా కోటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు సర్పంచులకు తెలియకుండా చేయడం సరి కాదన్నారు. పంచాయతీ కార్యదర్శులు గైర్హాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి పిచ్చయ్య, డిప్యూటీ తహశీల్దారు రిబ్కా రాణి, ఇఒపి ఆర్ డి, మంచాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.